## 9

## విజయవంతమైన మీ వివాహానికి ...

# ఆర్థిక సమస్యలను పరిష్కరించుకొనుడి

మీరు వివాహము చేసుకొన్నప్పుడు, మీరు మీ భాగస్వామీ తరచూ ఆర్థికపరమైన వివాదాలను కలిగియుందురు. బైబిల్‌లోని మాటలను స్వీకరించినట్టయితే[1] గృహములోని సమస్యలన్నింటికి డబ్బేమూలమని బైబిల్ యొక్క మాటలను బట్టి మనము గ్రహించవచ్చు.[2] క్రింద కొన్ని ఉదాహరణలు కలవు:

(1) ఒక జంట కావలసినంత డబ్బును సంపాధించుకొనకపోవచ్చు, కాబట్టి వారికి కావలసిన అవసరాలను వారు సమకూర్చుకొనలేకపోవుచున్నామన్ని అసంతృప్తిగా ఉండవచ్చు. వారు పేదవారు కాబట్టి భర్త రెండుచోట్ల గానీ లేదా అంతకంటే ఎక్కువచోట్ల గానీ పనిచేయవలసి ఉండవచ్చు. దీని ఫలితముగా, వారు తమ భార్య కొరకు తగినంత సమయమును కలిగియుండకపోవచ్చు.

(2) ఒక జంట అధికముగా ఖర్చుపెట్టువారైయుండవచ్చు, దానికి ఫలితముగా, వారు అప్పులలో కూరుకుపోయి అప్పులు చెల్లించకపోవడము జరుగుతుంది. ఇష్టము వచ్చినట్లు అవి ఇవి కొన్నందుకు వారు ఒకరికొకరు నిందించుకోవచ్చు. కుటుంబమునకు కావలసిన వాటిని అందించలేనివాడివి నన్ను ఎందుకు పెండ్లి చేసుకొన్నావు అని ఆమె ఆయనతో గట్టిగా కేకలు వేయవచ్చు. ఇద్దరూ కూడా చింతిస్తూ నిద్రలేని అనేక రాత్రులు గడపవచ్చు. అలాగే బంధువుల మరియు స్నేహితుల సహాయం కొరకు అడుగుచూ చిన్నబుచ్చబడిన అనుభవాన్ని కలిగియుండవచ్చు.

(3) ఒక జంట ఆర్థిక అభివృద్ధి చెందినవారుగా కనిపించవచ్చు, కానీ వాస్తవానికి వారు అంతులేని భౌతిక వాంఛలచే పట్టుబడ్డారు. వారు ఎంత సంపాధించిననూ వారికి ఇంకా కావాలనుకుంటారు. సంతోషమనేది వారి దరిదాపులలోనే ఉన్నట్లుగా కనిపిస్తుంది. కానీ వారు సంతృప్తి చెందడానికి కావలసినంత ఆస్తులను ఎన్నడును సాధించరు. వారు వారి భౌతిక వాదమనే వెర్రితనముతో వారి వివాహన్ని కూల్చివేసే విధముగా చేయు మానవ విలువలను మరిచిపోవచ్చు. వారి భౌతిక వస్తువులు రెండంతలగుచుండవచ్చును గానీ వారి మధ్య ప్రేమ కుదించుకపోయి చివరికి ఆ ప్రేమ మాయమగును.

ఈ సమస్యలు కూడా వివాహ బంధానికి ఇబ్బంది కలిగించుచుండును. ఒక జంట ఎంత ఎక్కువగా ఆర్థిక సమస్యలను గూర్చి చింతిస్తే వారు తమ వివాహాన్ని విజయవంతమైనదిగా నిర్మించుకొనుటకు అంత తక్కువ సమయాన్ని మరియు శక్తిని ఉపయోగించెదరు. ఆర్థిక సమస్యలను గూర్చి ఒకరితో ఒకరు గల అసంతృప్తి మరియు దుఃఖము అనేది చీడ పురుగు వంటిది. ఇంటి ద్వార బంధాలను తినివేసినట్లు వివాహాన్ని గట్టిగా ఉంచు ప్రేమను తినివేయును. ఫలితముగా ఒట్టి గుల్ల తప్ప అనగా వెలుపలకి కనబడు ప్రేమ తప్ప ఏమియు మిగిలియుండదు. ఆర్థిక సమస్యలు వివాహాలను నాశనము చేయగలవు.

## డబ్బును గూర్చి బైబిల్ యొక్క బోధ

బైబిల్ నియమాలను ఉపయోగించి డబ్బుకు సంబంధించిన సమస్యలను ఎలా పరిష్కరించవచ్చు? డబ్బు మరియు వివాహాన్ని గూర్చి బైబిల్ ఏమని బోధించుచున్నది?

### బ్రతుకు తెరువు నిమిత్తము క్రైస్తవులు తప్పక పని చేయాలి (1 థెస్సలొనీకయులకు 4:12)

జీవించుటకు మీరు "మీ చేతులతో పని చేయవలెను" అని (1 థెస్సలొనీకయులకు 4:12; ఎఫెసీయులకు 4:28) బైబిల్ బోధించుచున్నది. ఎవడైననూ పని చేయనొల్లనియెడల వాడు భోజనము చేయకూడదు (2 థెస్సలొనీకయులకు 3:10). "ఎవడైననూ స్వకీయులను, విశేషముగా తన యింటివారిని సంరక్షింపకపోయినయెడల వాడు విశ్వాసత్యాగము చేసినవాడై అవిశ్వాసికన్న చెడ్డవాడై యుండును" (1 తిమోతి 5:8). ఎవడైనను తన కొరకు తాను పని చేసుకొని భోజనము చేయ ఖీతీ యెడల వాడు సంఘముచే హెచ్చరించబడ్డాలి లేదా అవసరమైతే అట్టివారు సంఘముచే క్రమబద్ధీకరించబడవలెను (2 థెస్సలొనీకయులకు 3:6-15) పని చేసుకొనగలిగిన క్రైస్తవులు కావాలని గవర్నమెంట్ ఇచ్చు సహాయముపై ఆధారపడరు లేదా ఇతరుల సంక్షేమ ప్రయోజనాలను అన్యాయముగా అనుభవించరు.[3]

### క్రైస్తవులు ఇవ్వగలిగే విధముగా పని చేయాలి (ఎఫెసీయులకు 4:28)

క్రైస్తవుడు పనిచేయుటకు గల ఒక ఉద్దేశము ఇతరులకు సహకరించుటకై యుండవలెనని బైబిల్ బోధించుచున్నది (ఎఫెసీయులకు 4:28). ప్రజలు తమకు తాము మరియు తమ కుటుంబాలకు సహకరించులాగున పనిచేయాలి, కానీ అవసరములో ఇతరులకు ఇచ్చులాగున పని చేయాలి. ప్రారంభమునుండి భార్యభర్తలు తమకు కలిగిన దానిలోనుండి దేవుని పనికి దారాళముగా ఇచ్చుటకు చూడవలెను.

### డబ్బు సంపాదించుటయే క్రైస్తవుల ముఖ్యలక్ష్యము కాదు (మత్తయి 6:19ఎ)

బైబిల్ భౌతిక వాదమునకు వ్యతిరేఖముగా హెచ్చరించుచున్నది. మరియు డబ్బును సంపాదించి దానిని దాచుకొనుటయే భార్యభర్తల యొక్క ప్రధాన లక్ష్యమైయుండరాదని బైబిల్ బోధించుచున్నది. "భూమిమీద మీకొరకు ధనమును కూర్చుకొనవద్దు" (మత్తయి 6:19ఎ) అని యేసు చెప్పాడు. "మీరు ఏ విధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రతపడుడి"[4] అని హెచ్చరించాడు. "ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము" అని పౌలు వ్రాసాడు (1 తిమోతి 6:10). అంతేకాక క్రైస్తవులు ధనవంతులగుటకు ఆశించరాదని చెప్పాడు.[5] నేడు మన ప్రపంచములో అనేకులు ఆస్తులుకొరకును, సిరిసంపదలకొరకైన పరుగులో నిమగ్నమైయున్నారు. ఈ పరుగులో పాల్గొనుటకు క్రైస్తవులు తప్పక నిరాకరించవలెను.

ఇది క్రైస్తవులైన వారు పేదవారైయుండాలని యేసు కోరుకొనుచున్నట్లుగా చెప్పుటకు కాదు. ఒక క్రైస్తవుడు సొంత ఇంటిని, పర్నీచర్‌ను మరియు బట్టలను కొనుక్కోవచ్చు. దీనికి అదనముగా మీరు పిల్లలకు సమకూర్చుటకు సొంతసొమ్మును వారి భవిష్యత్తు కొరకు దాచుకొనవచ్చు. ఏది ఏమైనప్పటికి పిలువబడిన పిలుపునకు విశ్వాసులైయుండవలెనంటే ప్రాపంచిక ఆస్తులపై[6] చాలా కొద్దిపాటి సొమ్మును మాత్రమే ఖర్చు చేయవలసినవారై యున్నారు. డబ్బును దేవునిగా చేయుటకు సాంప్రదాయ పద్ధతులను అంగీకరించరాదు.

**కలిమి పట్ల క్రైస్తవులు తప్పక సరియైన వైఖరిని కలిగియుండాలి (1 తిమోతి 6:9, 10)**

దాదాపు ప్రారంభ శతాబ్దపు క్రైస్తవులందరు పేదవారు, కానీ అందరు పేదవారు కారు.[7] "ధనాపేక్ష సమస్త" దుర్నీతికి మూలము కాబట్టి క్రైస్తవులు ధనమును సంపాధించాలని తాను కోరుకొనుటలేదని పౌలు క్రైస్తవులకు చెప్పిన తరువాత (1 తిమోతి 6:9, 10) ఎవరు ధనవంతులో తెలియజేస్తూ వెళ్ళెను. 1 తిమోతి 6:17–19 ప్రకారము (1) వారు గర్విష్ఠులై యుండరాదు (RSV); (2) వారు అస్థిరమైన ధనమునందు నమ్మికయుంచక; (3) దేవుని యందు నమ్మికయుంచవలసినవారును; (4) సమస్తము దేవుని యొద్ద నుండి వచ్చునని గ్రహించవలసిన వారైయున్నారు; (5) వారు తమ ధనముతో సత్క్రియలు చేయవలసినవారైయున్నారు. ఈ సూచనలను పాటించుట ద్వారా వారు తమ భవిష్యత్ కొరకు పునాదిని వేసుకొనుచూ "వాస్తవమైన జీవితమును" పట్టుకొని యుందురు (RSV).

**క్రైస్తవులు కేవలము వారు కలిగియున్న డబ్బును నిర్వహించువారు మాత్రమే (1 పేతురు 4:10)**

క్రైస్తవులనే వారు తాము కలిగియున్న భూ సంబంధమైన ఆస్తులను ధనమును కేవలము అనుభవించువారు మాత్రమే (1 పేతురు 4:10). వాస్తవానికి ఈ భూమిపై ఉన్నవన్నియు కూడా దేవునికి చెందినవే.[8] కాబట్టి నీవు కలిగియున్నవన్నియు కూడా వాస్తవానికి దేవునికి చెందినవే అయితే దేవునికి మహిమ కలుగునట్లుగా వాటిని ఉపయోగించుటకు అవి నీకు అప్పుగా ఇవ్వబడినాయి. నీవు నీవని చెప్పుకొనుచున్న వాటన్నింటికి నీవు ప్రభువు తరుపున నిర్వాహకుడుగా ఉంటూ, వాటిని నీవు ఏమి చేశావో, ఎలా ఉపయోగించావో, దేవునికి లెక్క ఒప్పచెప్పవలసిన నిర్వాహకుడివి.[9] కాబట్టి ఆదివారమున నీవు ప్రభువునకు ఇచ్చు "ప్రభువు సొమ్ము"; మరియు మీ ధనమంతయు కూడా ప్రభువుదే. కాబట్టి వాటిని ఖర్చుపెట్టే విషయములో నీవు నిర్ణయాలు తీసుకొనేటప్పుడు తనకు చెందిన ధనము మరియు ఇతర వాటిలో ప్రభువు ఏమి చేయాలని కోరుచున్నాడో ఆలోచించాలి.

**డబ్బును ఉపయోగించుటను గూర్చి అనుభవపూర్వకమైన సూచనలు**

క్రొత్తగా వివాహమైన వారికి ఉపయోగపడేలా బైబిల్ నుండి ఏ రకమైన అనుభవ పూర్వకమైన సలహాలను పొందవచ్చు? మీరు మీ భాగస్వామి డబ్బుకు సంబంధించిన వివాదాలను ఎలా పరిష్కరించుకొంటారు?

**డబ్బు మిమ్మును నడిపించనియ్యకుడి**

మీరు ఏదైన వృత్తిని లేదా పనిని ఎంచుకొనేటప్పుడు మీరు ఎంత డబ్బు సంపాదించగలరా అనే ఆలోచన మాత్రమే కలిగియుండరాదు. బహుశ అదే మీ ప్రాముఖ్యమైన ఆలోచనయై యుండరాదు. అయిననూ మీరు మీ కుటుంబానికి కావలసినది, మీ కుటుంబము సుఖముగా ఎటువంటి చింతలేకుండా జీవించుటకు కావలసిన డబ్బును సంపాదించుకో వచ్చును. అయిననూ మీరు ఏదైనా పనిని ఎంచుకొనేముందు ఆ పని ద్వారా ఎంత డబ్బు వచ్చునా అని దానిని ఎంచుకుంటే అది మిమ్ములను భౌతిక వాదమునకు దారితీయును. మీరు ఏదైనా పనిని లేదా పదవిని ఎంచుకొనేటప్పుడు కొన్ని ప్రాముఖ్యమైన కారణాలను పరిగణలోనికి

తీసుకోవాలి. “నేను నా తలాంతులను ప్రభువు కొరకు ఎంత మంచిగా ఉపయోగించగలను?” మరియు నా కుటుంబము యొక్క ఆత్మీయ శ్రేయస్సుకై మేలైనదేమిటి? అని నిన్ను నీవు ప్రశ్నించుకోవాలి.

**ఎక్కువగా ఖర్చుపెట్టకండి**

మీరు అంతగా ఖర్చుపెట్టకుండా జాగ్రత్త పడవలెను *The World Evangelist,* అనే పత్రికకు చాలా కాలము సంపాదకుడాగా ఉన్న బాసిల్ ఓవర్‌టన్ “మీ ఖర్చు రాబడిని మించితే మీ పురోగతి అదోగతిపాలగును” అని చెప్పుచుండేవాడు. క్రెడిట్ కార్డ్స్ కంపెనీలవారు చాలా లోతుగా అప్పులలోనికి వెళ్ళటకు చాలా సులభతరము చేస్తుంటారు; ఫలితముగా మీ కుటుంబము ఇబ్బందిపడును. పర్యవసనముగా సంఘము కూడా ఇబ్బంది పడుతుంది. సభ్యులు పెద్ద అప్పులను కలిగియుండుటవలన వారు ఇవ్వాలనుకున్నట్లుగా కానుకలు ఇవ్వలేరు.

యౌవ్వనస్థుల యొక్క అంచనాలు చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి వారు కొన్ని సార్లు సమస్యలను కలిగియుంటారు. వారు వారి తల్లిదండ్రుల పోషణలో ఉంటూ వారి ఖర్చుతో బ్రతుకుచున్నప్పుడు కొన్ని సంవత్సరాల వరకు సంతోషముగా జీవించియుంటారు. వారు వివాహము చేసుకొన్నప్పుడు అదే స్థాయిలో ఖర్చు పెట్టుట కొనసాగించాలనుకుంటారు వారు వారికి కావలసిన వాటినన్నిటిని కలిగియుండుటకు అప్పులు తీసుకొందురు. దీని ఫలితముగా వారు వారి వివాహములో శ్రమపడుదురు! అయితే వారు వారి దగ్గరలేని సొమ్మును అప్పుగా తెచ్చుకొని ఖర్చుపెట్టుటయే దీనికి పరిష్కారము. ఇంటిలోని కొన్ని వస్తువుల కొరకు నీవు డబ్బును చెల్లించవచ్చు. డబ్బును ఎలా ఖర్చు పెట్టాలనుకుంటున్నారో దానిని సూచిస్తూ ఒక బడ్జెట్‌ను తయారు చేసుకొనుటయనేది నెమ్మదితో కూడిన అలవాటు. డబ్బు ఏ విధముగా ఖర్చు పెట్టవలెనో ముందుగానే వ్రాసుకొనుట మంచిది. వ్రాసుకొనుటయనేది ఏదైన నీకు అవసరములేనివి కొనే ముందు హఠాత్తుగా నిర్ణయాలు చేయక ఒక క్షణం ఆగి ఆలోచించుటకు సహాయపడును.

**కలిసి ఐక్యతతో ఖర్చుచేయు నిర్ణయాలను చేయండి**

ఖర్చుపెట్టే ముందు తీసుకొనే నిర్ణయాలు కలిసి నిర్ణయించాలి చేయవలెను. వివాహములో, “అతని డబ్బు” మరియు “ఆమె డబ్బు” అనేది ఉండదు. వారికి ఉన్నదంతయు కూడా న్యాయపరముగా మరియు బైబిల్ పరముగా కూడా ఉమ్మడిగా ఉంటుంది, కుటుంబములో ఎవరిని అడుగకుండా కుటుంబములోని వారు డబ్బును ఖర్చు పెట్టుటకు ఎవరికి అధికారము లేదు భర్త కుటుంబానికి యజమానియై ఉన్నాడు కాబట్టి తన భార్య యొక్క అభిప్రాయములను అవసరాలను పరిగణలోనికి తీసుకొనకుండా డబ్బును ఖర్చు పెట్టుటను గూర్చి నిరంకుశమైన నిర్ణయాలు చేయుటకు అధికారము లేదు.

చాలా కాలము వరకు ప్రధానమైన ఖర్చులను గూర్చి దాదాపు భార్యభర్తలు ఇద్దరు కలసి నిర్ణయములను చేయవలెను.[10] దాదాపుగా భార్యభర్తలు ఇరువురు బడ్జెట్‌లోని విభిన్నమైన చిన్నచిన్న వస్తువుల సుమారు విలువను ఎరిగియుండుటే చాలును.

దీనికి అదనముగా, నిర్ణయాలు తీసుకొనే విషయములో దేవుడు ఎల్లప్పుడు కూడా

ఒక భాగమై యుండవలెను. ప్రార్థనలో ఆయన యొక్క నడిపింపుకొరకు వెతకవలెను. ఎందుకనగా, మనము ఖర్చుపెట్టేదంతయు ఆయన సొమ్మే!

**ఖర్చును గూర్చి చేయు నిర్ణయాలు ఆత్మీయమైన విలువలను ప్రతిబింబించేలా చూచుకొనుడి**

ఖర్చు పెట్టే విషయములలో తీసుకొనే నిర్ణయాలు ప్రాపంచిక విలువలకంటే కూడా ఆత్మీయ విలువలను ప్రతిబింబించులాగున తీసుకొనవలెను. నీ యొక్క ప్రాథమిక లక్ష్యము క్రీస్తును సేవించుటయే; మరియు దేవుని యొక్క సంపదకు నీవు నిర్వాహకుడివి లేక నిర్వాహకుడవు మాత్రమేనని గుర్తించావు కాబట్టి ఖర్చును గూర్చి చేసే ప్రతి నిర్ణయము కూడా చాలా జాగ్రత్తగా ఆలోచించుము. "ఇది దేవుని యొక్క మహిమ కొరకు చేస్తున్న మంచి నిర్ణయమేనా?" అని నిన్ను నీవు ప్రశ్నించుకోవాలి. అయితే సమాధానమనేది ఎల్లప్పుడు అంత సులభమైనది కాదు కానీ నీవు వెతకవలసినవాడవైయున్నావు.

అనగా మీ చుట్టూ ఉన్నవారికంటే, పెద్దవి మరియు మంచి ఆస్తులను సంపాదించుట ద్వారా సమాజములో స్థాయిని సంపాదించాలనే ప్రాపంచిక కోరికను తిరస్కరించవలెను. దేవుని యొక్క ఆశీర్వాదములకు నిర్వాహకుడిగా, "దేవుని యొక్క సొమ్మును" సాధ్యమైనంత వరకు మేలైన రీతిలో ఖర్చుపెట్టుటకు ప్రయత్నము చేయవలెను.

**స్థిరముగా చాలా కాలము నిలుచునటువంటి వస్తువులపై డబ్బును ఖర్చుపెట్టండి**

మీరు పెండ్లిచేసుకొన్నప్పుడు, "మేము పెద్దవారము" అని లోకమునకు చాటించుకొనవలెను. పెద్దలుగా, డబ్బును ఖర్చుపెట్టే విషయములో పిల్లలవలే ప్రవర్తించకుండా నుండుటకు జాగ్రత్తపడవలెను. ఒక చిన్న పిల్ల వానికి డబ్బు ఇవ్వగానే వాడు వెంటనే పరుగెత్తుకుంటూ వెళ్ళి తనకు కావలసినది కొనుక్కొని తింటాడు. వాటిని భవిష్యత్తు కొరకు దాసుకోవాలనే ఆలోచన ఆ పిల్లవానికి ఉండదు. కేవలము అప్పటిని గూర్చి మాత్రమే వాడు చింతిస్తాడు. కాబట్టి పెద్దలుగా నాశనకరమైన రీతిలో డబ్బును ఖర్చుపెట్టు అట్టువంటి చిన్నపిల్లల స్వభావమును విడిచిపెట్టవలెను. ఎలా?

(1) *తెలివిగా కొనుగోలు చేసే నిర్ణయాలు తీసుకోండి.* మంచి కొనుగోలు కొరకు చూడండి మీ డబ్బుకు చాలా వస్తువులు వచ్చు విధముగా పొందండి. నీవు కొనే వస్తువు ఎంత కాలముంటుందో ఆలోచించండి.[11]

(2) *భవిష్యత్ కొరకు ప్రణాళిక కలిగియుండండి.* వివాహము జరిగిన నాటినుండి, నీవు, నీ భార్య కలసి మీరు వృద్ధాప్యములో మీకు ఉపయోగపడులాగున ఆదాయములో నుండి కొంతసొమ్మును క్రమముగా దాసుకొనుటకు ప్రయత్నించండి.

(3) *దేవునికి దారాళముగా ఇవ్వండి.* సంఘము యొక్క పని కొరకు ఇచ్చుట ద్వారా మీరు "పరలోకములో ధనమును కూర్చుకొందురు" (మత్తయి 6:19ఎ; KJV). "దానిని నీవు నీతో తీసుకొని పోలేవు కానీ దానిని ముందుకు పంపగలవు" అని ఎవరో ఒకరు చెప్పారు. దేవుని యొక్క పని అభివృద్ధి కొరకు ఇచ్చినట్లైతే నీవు నిత్యత్వము కొరకు దానిని దాచుకొందువు!

## ముగింపు

Jim Hawkins అనువాడు భార్యభర్తల యొక్క ఆర్థిక దృష్టి ఎలా ఉండాలో తెలుపుతూ సంక్షిప్త వివరణను అందించాడు:

> మంచి ఆరోగ్యపరమైన ఆర్థిక పరిస్థితుల కొరకు మరియు వివాహబంధములో స్థిరత్వము కొరకు, చేయవలసినదేమనగా, మొదటిగా, డబ్బును ఖర్చుచేసే విషయములో భార్యభర్తల మధ్య రహస్యాలు ఉండరాదు. రెండవదిగా, భార్యభర్తలు అప్పులు కలిగియుండినప్పటికిని లేదా అప్పులు లేక పోయినను ప్రతి జంటకు కూడా బడ్జెట్ అనేది ప్రాముఖ్యమైనది. మూడవదిగా భార్యభర్తలు తమ ఖర్చును సంధానము చేయుటయనేది నేర్చుకొనుట ప్రాముఖ్యమైనది. మరియు అత్యంత ప్రాధాన్యమైనది, వారు కలిగియున్న డబ్బుతో భార్యభర్తలు కలిసి తమ జీవితములో తమకు కావలసిన వాటిని సాధించుట వారు తమ విలువలు మరియు లక్ష్యాలను మొత్తము ఆలోచించుట తెలివైనది.[12]

మీరు డబ్బును ఖర్చుచేసే విధానము ద్వారా మీరు మీ భాగస్వామి మీ గురించి మీరు మరియు మీ వివాహమును గూర్చి ఎక్కువ తెలియజేతురు. ఏది ఏమైనప్పటికి మీరు డబ్బును ఎలా ఖర్చు చేయుదానికంటే కూడా ఆర్థిక పరమైన సమస్యలను ఎలా పరిష్కరించుచున్నావు అనునది చాలా ప్రాముఖ్యమైనది. మీరు కలసి, ప్రేమతో ఒకరియెడల ఒకరికిగల ప్రేమతో మరియు ప్రతిదానిలో దేవుని మహిమ పరచాలనే కోరికతో సమస్యలను పరిష్కరించుకోవటానికి సిద్ధముగా ఉంటే ఎటువంటి ఆర్థిక సమస్య కూడా మీ వివాహమును విడదీయలేదు.

---

సూచనలు

[1]1 తిమోతి 6:10 ప్రకారము సమస్త దుర్నీతికి మూలము "డబ్బు" కాదు కాని ధనాపేక్ష మాత్రమే మూలము. [2]అమెరికాలో "సగానికి సగం వివాహములు" ఆర్థిక సమస్యలను బట్టి విడాకులుగా ముగియుచునన్నవి. ఎందుకనగా, వివాహాన్ని విడదీసే కారణాలలో డబ్బు మొదటదని ఆధారాలు తెలుపుచున్నాయి. (http://www.marriagemissions.com/money-problems-marriage-massage-31/; Internet; accessed 24 October 2008). [3]కొన్ని సార్లు క్రైస్తవులు తమ సొంత అపరాధమును బట్టి కాక, తమ మనుగొడకొరకు ఇతరుల దయపై ఆధారపడుటకు బలవంతము చేయబడతారు. [4]లూకా 12:15లో KJV "లోభమును" గూర్చి హెచ్చరించుచున్నది, NASB దీనిని "పిసనారితనము" అని కలిగియుంది. [5]"ధనవంతులగుటకు అపేక్షించువారు శోధనలోను, ఉరిలోను, అవివేకయుక్తమును హానికరములైన అనేక దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను నాశనములోను ముంచివేయును" (1 తిమోతి 6:9). [6]క్రైస్తవులైన వారు భౌతికమైన ఆస్తులు అనగా ఉదాహరణకు ఇంటిపై లేదా ఒక కారుపై లేదా బట్టలపై ఖర్చుపెట్టదగిన ఆమోద యోగ్యమైన డబ్బు ఎంత? అది పరిస్థితులపై ఆధారపడి వుంటుంది. "ఆ వస్తువులపై" ఎంత ఖర్చు పెట్టాలో ఎవరు కూడా ఇంకొకరిని నిర్దేశించలేరు. క్రైస్తవుడు కొనుగోలు చేసే విషయములో నిర్ణయాలు అతనికి మరియు ప్రభువుకు మధ్య ఉన్నవి. దేవుని యొక్క వాక్యపు వెలుగులో డబ్బును ఖర్చుచేయుట ఎట్లో ప్రతిక్రైస్తవుడు పరిగణలోనికి తీసుకోవాలి. [7]1 కొరింథీయులకు 1:26 ప్రకారము, ప్రారంభ క్రైస్తవులు చాలా మంది "తెలివైన వారు" "బలవంతులు" లేదా "ఘనులు" కారు; కానీ వారిలో కొందరు అలా ఉన్నారు. [8]కీర్తనలు 24:1; హగ్గయి 2:8; 1 దినవృత్తాంతములు 29:11-14. అలాగే యాకోబు 1:17 మరియు అపొస్తలుల కార్యములు 17:25 చూడు "దేవుడు అందరికిని జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు." [9]తలాంతుల ఉపమానము నిర్వాహణ బాధ్యతల నియమాలను గూర్చి బోధించుచున్నది (మత్తయి 25:14-30). నిర్వాహకులు "నమ్మదగినవారైవై యుండవలెను" (1 కొరింథీయులకు 4:2). [10]పిల్లలు పుట్టిన తరువాత కూడా ప్రధాన నిర్ణయాలను గూర్చి వారు ఒకరినొకరు సంప్రదించుకోవాలి, ఒకరినొకరు పరిగణ లోనికి తీసుకోవాలి.

[11]విద్య కొరకు ఖర్చుపెట్టబడినది భవిష్యత్తు కొరకైన తెలివైన పెట్టుబడియని యౌవనస్తులు గమనించియుండవచ్చు. [12]Jim Hawkins, *Tarnished Rings* (Shippensburg, Pa.: Treasure House, 1993). 148.